ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

# షణ్ముఖ వెలుగు
SHANMUKHAVELUGU

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 227
గురువారం 27 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.


## కేసీఆర్ కోసం ఏపీని జగన్ నాశనం చేశారు



**జగన్ తన పర్యటనలో 102 ప్రాజెక్టులను వెనక్కి నెట్టారన్న కొల్లు రవీంద్ర**

**అసెంబ్లీకి రాకుండా జగన్ ప్రెస్‌మీట్‌లకు పరిమితమయ్యారని ఎద్దేవా**

**రైతులకు జగన్ ఏం మేలు చేశారో చెప్పాలని డిమాండ్**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 26)**

2019–2024 మధ్య కాలంలో తెలంగాణ అభివృద్ధి పథంలో పయనించగా, అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయిందని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్‌కు తలొగ్గి జగన్ రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర ద్రోహం చేశారని ఆయన విమర్శించారు.జగన్ తన ఐదేళ్ల పాలనలో ఏకంగా 102 ప్రాజెక్టుల టెండర్లను రద్దు చేసి అభివృద్ధిని వెనక్కి నెట్టారని, ఆయన హయాంలో జరిగిన అరాచకాలు, దోపిడీని ప్రజలు ▶2లో

## జెన్ జీ యువతతో సమావేశాలు.. కోటంరెడ్డిపై నారా లోకేశ్ ప్రశంసలు

**యువత ఆశలు, లక్ష్యాలను తెలుసుకోవడం నాయకులకు అవసరమన్న లోకేశ్**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 26)**

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 'జెన్ జీ' యువతతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం పట్ల ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. తర్వాతి తరం ఆలోచనలను అర్థం చేసుకోవడానికి ఈ కార్యక్రమం ఒక అద్భుతమైన చొరవ అని ఆయన కొనియాడారు.ప్రస్తుత యువత ఆశలు, లక్ష్యాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, వారి నూతన ఆలోచనలను తెలుసుకోవడం నాయకులకు ఎంతో అవసరమని లోకేశ్ అన్నారు. యువత ఆకాంక్షలను సరిగ్గా అర్థం చేసుకుని, వారికి ఉపయోగపడే ▶2లో

## మంగళగిరిలో మోడ్రన్ రైతు బజార్..

### నేడు లోకేశ్ శంకుస్థాపన

**మంగళగిరిలో రూ.18 కోట్ల వ్యయంతో మోడల్ రైతు బజార్ నిర్మాణం పనులకు గురువారం శంకుస్థాపన చేయనున్న మంత్రి నారా లోకేశ్**

**5.90 ఎకరాల్లో రిటైల్, హోల్ సేల్ మార్కెట్‌గా ఏర్పాటు**

**అరబిందో ఫార్మా ట్రస్ట్ సీఎస్ఆర్ నిధులతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణం**

**కోల్డ్ స్టోరేజీ, సోలార్ ప్యానెళ్లతో సహా అత్యాధునిక సౌకర్యాలు**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 26)**

మంగళగిరి నియోజకవర్గంలో మరో భారీ అభివృద్ధి కార్యక్రమానికి అడుగులు పడుతున్నాయి. ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పట్టణంలో ఆధునిక హంగులతో కూడిన మోడల్ రైతు బజార్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నిడమర్రు రైల్వే గేట్ వద్ద నిర్మించతలపెట్టిన ఈ రిటైల్ అండ్ హోల్ సేల్ వెజిటబుల్ మార్కెట్ నిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గురువారం శంకుస్థాపన చేయనున్నారు.ఈ మోడల్ రైతు బజార్‌ను మొత్తం 5.90 ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ.18 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. అరబిందో ఫార్మా ట్రస్ట్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ముందుకొచ్చింది. దాదాపు 72,000 చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణంలో ఈ మార్కెట్‌ను ▶2లో


# అఖండ గోదావరి పేరుతో పుష్కరాలు

**పది నెలలే గడువు.. పనులన్నీ ప్రారంభించండి**

**ప్రపంచస్థాయిలో మౌలిక వసతులు ఉండాలి**

**ప్రధాన ఆలయాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్**

**పుష్కరాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 26)**

గోదావరి జన్మస్థానం నుంచి సముద్రంలో కలిసే వరకు అనేక ఉప నదులు, వాగులు, ఏరులు కలుస్తున్నందున.. అఖండ గోదావరి పేరుతో పుష్కరాలు నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక చింతనలను మమేకం చేస్తూ పుష్కరాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఆదేశించారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులు, పర్యాటకులకు అసౌకర్యాలు లేకుండా ప్రపంచస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని నిర్దేశించారు. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జులై 7 వరకు పుష్కరాలను ప్రభుత్వమే నిర్వహించడం కాకుండా, స్థానిక ప్రజలనూ భాగస్వాములను చేయాలని సూచించారు. పుష్కరాల కోసం రూ.4,026 కోట్లతో చేపట్టనున్న పనులపై సీఎం మంగళవారం సచివాలయంలో సమీక్షించారు. 'ఇంకా 10 నెలలే ఉంది. అన్ని పనులూ ▶2లో

## భయంకర కరవు పరిస్థితులు ఉన్నా చంద్రబాబు ప్రభుత్వం స్పందించడం లేదు

**డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని సవాల్ విసిరినా సమాధానం లేదన్న జగన్**

**28 జిల్లాల్లో తీవ్ర లోటు వర్షపాతం నమోదయిందని ఆందోళన**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 26)**

కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని తమ పార్టీ విసిరిన సవాలుకు చంద్రబాబు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి సమాధానం లేదని ఆయన ఆరోపించారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ▶2లో

## తీర ప్రాంతాల్లో తాటి వనాలు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 26)**

రాష్ట్రంలోని సుదీర్ఘ తీరప్రాంతానికి రక్షణ కవచంగా తలపెట్టిన 'గ్రేట్ గ్రీన్‌వాల్' ప్రాజెక్టులో భాగంగా తాటి వనాల ఏర్పాటు ప్రారంభించినట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రస్తుతం తాటి కాయల సీజన్ ప్రారంభం కావటంతో తాటి గింజల సేకరణ, నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. 'గ్రేట్ గ్రీన్‌వాల్' ప్రాజెక్టులో భాగంగా మొదటి అంచెలో మడ అడవులు, రెండో అంచెలో తాటివనాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. 'రాష్ట్ర వ్యాప్తంగా తీర ప్రాంతం వెంబడి 5,499 హెక్టార్ల పరిధిలో తాటివనాలు ఏర్పాటు చేస్తాం. అందుకు 55 లక్షల తాటి గింజలు అవసరం. ఇప్పటికే 13 లక్షల తాటిగింజలు సేకరించాం. సీజన్ మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకూ 1.65 లక్షల తాటి గింజలు నాటించాం. ప్రకృతి విపత్తులు, తుపాన్ల సమయంలో ఈ తాటి వనాలు పెనుగాలుల నిరోధక ▶2లో

## జగన్‌కు చెక్ పెట్టేందుకు బీసీలు ఏకమవుతున్నారు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 26)**

తమ జీవితాలతో ఆడుకుంటున్న జగన్‌కు చెక్ పెట్టేందుకు బీసీలు ఏకమవుతున్నారని రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్ అన్నారు. బీసీలను రాజకీయంగా ఉపయోగించుకుని మోసం చేస్తే రాష్ట్రంలో వైకాపాను లేకుండా చేస్తారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వల్లే బీసీ అంటే బ్యాక్‌వర్డ్ క్లాస్ నుంచి బ్యాక్‌బోన్ క్లాస్‌గా మారిందన్నారు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలను బెస్ట్ క్లాస్‌గా తీర్చిదిద్దుతున్నారని గుర్తు చేశారు. జగన్ హయాంలో బీసీ రిజర్వేషన్లు కుదించి దాదాపు 16 వేల మందికి రాజకీయ అవకాశాలను దూరం చేశారని ధ్వజమెత్తారు. బీసీలపై ఊచకోతలు, తెదేపా బీసీ నాయకులపై అక్రమ కేసులు వైకాపా హయాంలోనే జరిగాయని మండిపడ్డారు. వైకాపాలో ▶2లో

## నేపాల్‌లో మెరుపు వరదలు.. 105 మంది భారతీయుల గల్లంతు



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 26)**

ఒక్కసారిగా నది ఉప్పొంగడంతో సంభవించిన మెరుపు వరదలు నేపాల్ ను అతలాకుతలం చేశాయి. ఈ ప్రకృతి విపత్తులో 384 మంది పర్యాటకులు గల్లంతయ్యారని నేపాల్ టూరిజం బోర్డ్ వెల్లడించింది. వీరిలో 291 మంది విదేశీయులు కాగా.. అందులో 105 మంది భారతీయులు ఉన్నట్లు తెలుస్తోంది. మరో 37 మంది ప్రవాస భారతీయులు ఉన్నారు. గల్లంతయిన వారిలో 93 మంది నేపాల్ జాతీయులు ఉన్నారు. ప్రభావిత ప్రాంతంలోని ట్రావెల్ ఏజెన్సీలు ఇచ్చిన లెక్కల ఆధారంగా ప్రాథమికంగా ఈ వివరాలు వెల్లడయ్యాయి.

భోటెకోశీ నది బుధవారం ఉదయం ఉద్ధృతంగా ప్రవహించింది . నదిలో ప్రవాహం ఆకస్మికంగా పెరగడంతో రసువా జిల్లాలోని పలు గ్రామాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని నేపాల్ ఆర్మీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇళ్లు, ప్రాజెక్టు కేంద్రాలు, వంతెనలు దెబ్బతిన్నాయి. ఇప్పటివరకు 16 మంది ప్రాణాలు కోల్పోయారు. 41 మంది భద్రతా సిబ్బంది గల్లంతయ్యారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. నేపాల్ ప్రభుత్వం అత్యవసర సహాయక చర్యలు చేపడుతోంది. అయితే పర్వత ప్రాంతాలు కావడంతో సహాయక చర్యలు క్లిష్టంగా మారాయి.

**బిహార్, ఉత్తరప్రదేశ్‌కు అడ్వైజరీలు..**

నేపాల్‌కు సరిహద్దులో ఉన్న బిహార్, ఉత్తర్‌ప్రదేశ్‌కు కేంద్రం అడ్వైజరీలు జారీ చేసింది. గండక్ నది పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిస్థితి నిశితంగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించింది.ప్రకృతి ▶2లో



## అమరావతి అభివృద్ధిలో యూకే నైపుణ్యం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 26)**

ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధిని అంతర్జాతీయ నైపుణ్యం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సుస్థిర మౌలిక వసతులతో మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల రంగాల్లో దీర్ఘకాలిక సహకారం కోసం రాష్ట్ర ప్రభుత్వం యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ▶2లో

## జనవరి 1 నుంచి 'సంజీవని' ప్రాజెక్టు అమలు చేయాలి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 26)**

రాష్ట్రవ్యాప్తంగా జనవరి 1 నుంచి 'సంజీవని' ప్రాజెక్టును అమలు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కుప్పం, చిత్తూరులో ఈ ప్రాజెక్టు ద్వారా మంచి ఫలితాలు వస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు రూపొందించిన 90 రోజుల కార్యాచరణను అధికారులకు సీఎంకు వివరించారు. ఏఐ ఆధారిత ▶2లో



## స్టైపెండ్ పెంపుపై ఉన్నతస్థాయి కమిటీ

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 26)**

స్టైపెండ్ పెంపు, ఇతర డిమాండ్లతో 16 రోజులుగా ఆందోళన చేస్తున్న జూనియర్ వైద్యుల సంఘం (జూడా) సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించింది. రాష్ట్ర సచివాలయంలో వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కార్యదర్శి వీరపాండియన్‌ను జూడా ప్రతినిధులు మంగళవారం కలిసి సమ్మె విరమించి విధుల్లోకి వెళుతున్నట్లు తెలిపారు. వారికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిమితులను దృష్టిలో ఉంచుకుని.. ఇతర రాష్ట్రాల్లో ▶2లో

మొదటిపేజీ తరువాయి

## అఖండ గోదావరి పేరుతో పుష్కరాలు

వెంటనే ప్రారంభించి, సకాలంలో పూర్తిచేయాలి. నాణ్యతలో ఎక్కడా రాజీపడకూడదు. అవసరమైన నిధుల సమీకరణపైనా అధికారులు దృష్టిసారించాలి. కేంద్ర సాయం కూడా తీసుకోవాలి' అని సూచించారు.

**హోమ్ స్టేలను ప్రోత్సహించాలి**

'పిఠాపురంలో శక్తిపీఠం సహా పంచారామాల్లో 4 క్షేత్రాలు, ద్వారకాతిరుమల, అన్నవరం, వాడపల్లి, అంతర్వేది వంటి ప్రధాన ఆలయాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ అభివృద్ధి చేయాలి. పుష్కరాలకు వచ్చే భక్తులు ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వీలుగా హోం స్టేలను ప్రోత్సహించాలి. కొత్త హోటళ్లు నిర్మించే వారికి వేగంగా అనుమతులు ఇవ్వాలి. రాజమహేంద్రవరంలో వివిధ కార్యక్రమాల నిర్వహణకు కన్వెన్షన్ సెంటర్ నిర్మించాలి. కూచిపూడి ఈవెంట్ వంటివి భారీగా నిర్వహించేలా దేవాదాయశాఖ, పర్యాటకశాఖలు ప్రణాళిక సిద్ధం చేయాలి. దేశ, విదేశాల్లో ఉన్న ప్రముఖులందరికీ పుష్కరాలకు రావాలంటూ ఆహ్వానం అందించాలి. పుష్కరాలు జరిగే ఆరు జిల్లాల్లో ఎక్కడా రోడ్లపై గుంతలు కనిపించకూడదు. వంతెనల సామర్థ్యాన్ని పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేయాలి. పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించేలా రహదారులు నిర్మించాలి. హేవ్‌లాక్ వంతెన, సమీపంలోని దీవుల అభివృద్ధి పనులు పూర్తిచేయాలి. ఎక్కడా చుక్క మురుగునీరు కూడా గోదావరిలో కలవకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాలి' అని సీఎం ఆదేశించారు.

**10 కోట్ల మంది భక్తుల రాక**

గత గోదావరి పుష్కరాల్లో 4.86 కోట్ల మంది పుణ్యస్నానాలు చేశారని, వచ్చే ఏడాది జరిగే పుష్కరాల్లో 8 నుంచి 10 కోట్ల మంది వస్తారని అంచనా వేసినట్లు అధికారులు తెలిపారు. రోజుకు సగటున కోటి మంది వరకు స్నానాలు చేసే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రస్తుతమున్న 259 ఘాట్లను అభివృద్ధి చేయడమే కాకుండా, కొత్తగా మరో 181 ఘాట్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. భద్రత, రద్దీ నిర్వహణకు ఏఐ ఆధారిత క్రౌడ్ ఎనలిటిక్స్, సీసీ టీవీలతో నిఘా, డ్రోన్ సర్వైలెన్స్, క్యూఆర్ కోడ్ ఆధారిత వాహన గుర్తింపు, డీసెంట్రలైజ్డ్ డిప్లాయ్‌మెంట్ విధానం వంటి సాంకేతికతను వినియోగిస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. పుష్కరాల కోసం తాత్కాలికంగా 30 ఫీల్డ్ ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గోదావరి పరీవాహక జిల్లాల్లోని 50 పంచాయతీలను మోడల్ పుష్కర పంచాయతీలుగా అభివృద్ధి చేస్తున్నామని, ఇందులో తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని మునికూడలిని పైలట్ మోడల్ పుష్కర పంచాయతీగా ఎంపిక చేసినట్లు తెలిపారు. 11 బస్‌స్టేషన్లు ఆధునికీకరిస్తున్నామని, 2,697 రెస్క్యూ బోట్లు సిద్ధం చేస్తున్నామని, 8,955 మంది గజఈతగాళ్లను నియమించనున్నట్లు అధికారులు తెలిపారు. సమీక్షలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి, సత్యకుమార్ యాదవ్, పుష్కరాల ప్రత్యేక అధికారి సురేష్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కోసం ఏపీని జగన్ నాశనం చేశారు

ఇంకా మర్చిపోలేదని మండిపడ్డారు. చట్టసభలు, అసెంబ్లీ సమావేశాలకు జగన్ హాజరుకాకుండా కేవలం ప్రెస్‌మీట్‌లకే పరిమితం కావడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. రైతుల సంక్షేమం గురించి మాట్లాడే జగన్, తన పాలనలో రైతులకు అసలు ఏం మేలు చేశారో చెప్పాలని నిలదీశారు.

సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో తమ కూటమి ప్రభుత్వానికి, జగన్ పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ... తమ ప్రభుత్వంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.13,500 కోట్లు ఖర్చు చేయగా, జగన్ తన ఐదేళ్ల కాలంలో వెలుగొండ ప్రాజెక్టుకు కేవలం రూ.800 కోట్లు మాత్రమే వెచ్చించారని ఆరోపించారు. ప్రపంచవ్యాప్తంగా 'ఎల్‌నినో' ప్రభావం ఉన్నప్పటికీ, ఇలాంటి ప్రకృతి విపత్తులను సమర్థంగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొల్లు రవీంద్ర కొనియాడారు.

## జెన్ జీ యువతతో సమావేశాలు.. కోటంరెడ్డిపై నారా లోకేశ్ ప్రశంసలు

కార్యక్రమాలను రూపొందించడానికి ప్రజాప్రతినిధులు వారితో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. యువతతో జరిగే ఇటువంటి ఆసక్తికరమైన, లోతైన భావాల మార్పిడి కార్యక్రమాల కోసం తాను కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపారు.

మరోవైపు, లోకేశ్ అభినందనలపై కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పందిస్తూ... నారా లోకేశ్ దార్శనికత, ఆలోచనల నుంచి ప్రేరణ పొందే తాము ఈ 'జెన్ జీ' సమావేశాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. నవతరం యువత ఆలోచనలు, వారి ఆకాంక్షలు, ప్రభుత్వంపై వారి అంచనాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు.

## మంగళగిరిలో మోడ్రన్ రైతు బజార్..

వినియోగదారులకు, రైతులకు అనుకూలంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దనున్నారు.

ఈ సమీకృత మార్కెట్‌లో రిటైల్, హోల్ సేల్ అమ్మకాల కోసం వేర్వేరుగా విభాగాలు ఉంటాయి. రిటైల్ మార్కెట్‌లో కూరగాయల కోసం 102 స్టాళ్లు, పండ్లు, పూల కోసం 54 ప్రత్యేక స్టాళ్లు కేటాయించారు. వీటితో పాటు ఇతర వస్తువుల విక్రయానికి 60 షాపులు ఏర్పాటు చేయనున్నారు. ఇక హోల్ సేల్ మార్కెట్‌లో 18 అన్‌లోడింగ్ ప్లాట్‌ఫామ్‌లు, 23 కూరగాయల దుకాణాలు ఉంటాయి. ఈ మార్కెట్‌లో కోల్డ్ స్టోరేజీ, కూరగాయలు శుభ్రపరిచే ప్రాంతం, అడ్మిన్ కార్యాలయం, క్యాంటీన్, ప్రజల కోసం మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించనున్నారు. అంతేకాకుండా, వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్, వాటర్ సంప్, ఓవర్ హెడ్ ట్యాంక్, జనరేటర్, సేంద్రియ వ్యర్థాల కన్వర్టర్, టెర్రస్‌పై సోలార్ ఎనర్జీ ప్యానెళ్ల వంటి అత్యాధునిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ మోడల్ రైతు బజార్ నిర్మాణం పూర్తయితే మంగళగిరితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు, రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని అధికారులు తెలిపారు.

## భయంకర కరవు పరిస్థితులు ఉన్నా చంద్రబాబు ప్రభుత్వం స్పందించడం లేదు: జగన్

కరవు భయంకరమైన పరిస్థితులకు దారితీసిందని, మొత్తం 28 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమతో పాటు కోస్తా ప్రాంతంలోనూ తీవ్రమైన అభద్రతా వాతావరణం నెలకొన్నా చంద్రబాబు ప్రభుత్వం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో కేవలం 52 శాతం వర్షపాతం మాత్రమే నమోదైందని, మొత్తం 688 మండలాలకు గానూ 625 మండలాల్లో తీవ్ర లోటు వర్షపాతం ఉందని వివరించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల జూన్, జులై నెలల్లో తక్కువ వర్షాలు పడతాయని తెలిసినప్పటికీ... పంటలకు నీళ్లిస్తామని ప్రభుత్వం ఆర్భాటం చేసిందని, వారి మాటలను నమ్మి ఎకరాకు రూ.15 వేలకు పైగా పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఒకవైపు వర్షాలు లేక రైతాంగం సంక్షోభంలో కూరుకుపోతుంటే, నీటి విడుదల విషయంలో చంద్రబాబు ఏమాత్రం మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాజెక్టుల పట్ల కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. శ్రీశైలం జలాశయంలో ఉన్న నీటిని కరవుతో అల్లాడుతున్న రైతులకు అందించాల్సింది పోయి... తెలంగాణతో పోటీపడి విద్యుత్ ఉత్పత్తి కోసమే వినియోగించడం దారుణమన్నారు. అవకాశమున్నా పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు నీటిని విడుదల చేయడానికి చంద్రబాబుకు మనసు ఒప్పలేదని విమర్శించారు. సెప్టెంబర్ 15 తర్వాత వర్షాలు తగ్గుముఖం పడతాయని వాతావరణ శాఖ చెబుతున్న నేపథ్యంలో, రానున్న రోజుల్లో రాయలసీమకు నీరు ఎలా ఇస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని నిలదీశారు.

## నేపాల్‌లో మెరుపు వరదలు.. 105 మంది భారతీయుల గల్లంతు

విపత్తు ప్రభావం చైనా ను తాకింది. టిబెట్‌లోని చైనా-నేపాల్ సరిహద్దులో కొండచరియలు విరిగిపడటంతో ప్రాణనష్టం సంభవించింది. నివాస ప్రాంతాలకు నష్టం వాటిల్లింది. దీంతో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పూర్తిస్థాయి సహాయక చర్యలకు ఆదేశించారు. మరోవైపు, మెరుపు వరదలకు సంబంధించి ముందస్తు వార్నింగ్ ఇవ్వడంలో చైనా విఫలమైందనే ఆరోపణలు నేపాల్‌లో వినిపిస్తున్నాయి.

## స్టైపెండ్ పెంపుపై ఉన్నతస్థాయి కమిటీ

అందుతున్న స్టైపెండ్, ఇతర ప్రయోజనాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. స్టైపెండ్ పెంపుపై ఉన్నతస్థాయి కమిటీని వేసినట్లు తెలిపారు. ఆరోగ్యశాఖ కార్యదర్శి వీరపాండియన్ ఆధ్వర్యంలో కమిటీ నివేదిక ఆధారంగా ఒకట్రెండు రోజుల్లో జూడా ప్రతినిధులతో సమావేశమై చర్చిస్తామన్నారు. పదవీవిరమణ వయసు పెంపుపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. నాన్ క్లినికల్ విభాగాల్లో ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ అర్హత కలిగినవారిని నియమించే అంశాన్ని పునఃపరిశీలిస్తామని మంత్రి చెప్పారు.

## అమరావతి అభివృద్ధిలో యూకే నైపుణ్యం

పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ సమక్షంలో ఆ శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్, యూకే ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఫర్ బిజినెస్ అండ్ ట్రేడ్ గవర్నమెంట్ పార్ట్‌నర్‌షిప్స్ డిప్యూటీ డైరెక్టర్ చాజ్ వాలియా ఒప్పందంపై సంతకాలు చేశారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ 'ఆధునిక, సుస్థిర, పర్యావరణహిత, మెరుగైన కనెక్టివిటీతో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణమైన అమరావతిని అభివృద్ధి చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి యూకే నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం మరింత బలం చేకూర్చనుంది. అమరావతితో పాటు రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా ఈ సహకారం ఉపయోగపడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దాదాపు రూ.40 వేల కోట్ల విలువైన మౌలిక వసతుల పనులకు యూకేకి చెందిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తాం. రాష్ట్రంలోని నగరాలను లివబుల్ సిటీలుగా, స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చేయడానికి యూకే సహకారం అందించనుంది. ఆ దేశంలోని వివిధ కంపెనీల అత్యుత్తమ నైపుణ్యాలను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావడం, ప్రపంచస్థాయి సాంకేతికత, అత్యుత్తమ విధానాలను రాష్ట్రంలో అమలు చేయడం ఈ భాగస్వామ్యంతో సాధ్యమవుతుంది' అని వివరించారు.

**నాలుగు ప్రధాన రంగాల్లో సహకారం**

ఈ ఒప్పందం ప్రధానంగా మౌలిక వసతుల ప్రణాళిక, సుస్థిర పట్టణాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ- ఆవిష్కరణలు, సమగ్ర పట్టణ రవాణా వ్యవస్థలపై కొనసాగనుంది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రాజెక్టుల ప్రణాళిక, ప్రాధాన్యతాక్రమం, ఆర్థిక సాధ్యాసాధ్యాల అంచనా, పెట్టుబడులకు అనుకూలమైన బిజినెస్ కేసుల రూపకల్పన, ప్రాజెక్ట్ డిజైన్, ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్, అమలు వంటి అంశాల్లో ఇరు ప్రభుత్వాలు కలిసి పనిచేయనున్నాయి.

## జనవరి 1 నుంచి 'సంజీవని' ప్రాజెక్టు అమలు చేయాలి

ఆరోగ్య సేవలు, డిజిటల్ హెల్త్ రికార్డులు, వ్యాధుల ముందస్తు గుర్తింపు, చికిత్స, ఫాలోఅప్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా చంద్రబాబు సూచించారు. డిజిటల్ హెల్త్ రికార్డులతో ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అమలైతే వైద్యసేవల్లో అనూహ్య మార్పులు సాధించవచ్చన్నారు. ఈ విషయంలో ఏపీని ఇతర రాష్ట్రాలు అనుసరించేలా 'సంజీవని ప్రాజెక్టును విజయవంతం చేయాలని సూచించారు. ప్రజల ఆరోగ్య డేటా గోప్యత, భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ మొబైళ్లకు నేరుగా హెల్త్ అప్డేట్స్ పంపేలా వ్యవస్థను రూపొందించాలని సీఎం ఆదేశించారు. ప్రతి కుటుంబంపై వైద్యం, విద్య ఖర్చుల భారాన్ని తగ్గించడంతో పాటు వ్యాధుల ముందస్తు గుర్తింపు, నివారణ, చికిత్సకు ఈ ప్రాజెక్టు దోహదపడేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది.

## తీర ప్రాంతాల్లో తాటి వనాలు

వ్యవస్థలా పనిచేసి తీరప్రాంత గ్రామాలకు రక్షణ కల్పిస్తాయి' అని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. 'తీరప్రాంతాల్లోని కఠిన వాతావరణ పరిస్థితుల్లో పెరిగేందుకు తాటి చెట్టు అత్యంత అనుకూలం. ఎత్తుగా పెరిగే వృక్ష జాతి కావటంతో పెనుగాలుల నుంచి తీర గ్రామాలను రక్షిస్తాయి. తాటి వేర్లు నేలను గట్టిగా పట్టి ఉంటాయి. దీని వల్ల తీరప్రాంతాల్లో కోతకు అడ్డుకట్ట పడుతుంది' అని పవన్ కల్యాణ్ ఆ ప్రకటనలో వివరించారు.

**జీవ వైవిధ్యాన్ని భావితరాలకు అందించేలా..**


విశాఖపట్నంలోని ఇందిరా గాంధీ జంతు ప్రదర్శన శాలలో 12 రకాల జంతువులు, పక్షులకు చెందిన మొత్తం 128 కొత్త జీవాలు జన్మించటం సంతోషకరమని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన శాస్త్రీయ సంరక్షణ, పునరుత్పత్తి కార్యక్రమాలు సత్ఫలితాలిస్తున్నాయని చెప్పారు. కృత్రిమ ఇంక్యుబేషన్ ద్వారా 10 ఎర్ర అడవి కోడి పిల్లలు, ఒక బ్లూ గోల్డ్ మకావ్ పిల్లను విజయవంతంగా పొదిగించటం ప్రత్యేకంగా గుర్తుచేసుకోవాల్సిన అంశమని పేర్కొన్నారు. ఈ పునరుత్పత్తి ప్రక్రియలో భాగస్వాములైన అటవీ అధికారులు, జూ సిబ్బందికి అభినందనలు తెలిపారు. జీవ వైవిధ్యాన్ని భావితరాలకు అందించేలా ఆంధ్రప్రదేశ్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## జగన్‌కు చెక్ పెట్టేందుకు బీసీలు ఏకమవుతున్నారు

బీసీ నాయకులు బానిస బతుకులు బతికారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలుగుదేశం పార్టీకి, బీసీలకు విడదీయరాని బంధం ఉందని, తెలుగుదేశం అంటే తమ పార్టీ అని బడుగు బలహీన వర్గాలు గర్వంగా చెప్పుకొంటున్నాయని చింతకాయల విజయ్ అన్నారు.

## శ్రీగిరిలో వైభవంగా శ్రీవారి ఆస్థానం శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)

శ్రీవారి జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం.. చతుర్వేద పారాయణ.. విష్ణు సహస్ర నామ పారాయణతో పాటు భారత భాగవత భగవద్గీత రామాయణ శ్లోకాలను పద్యాలను గానం చేసారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, శ్రీ గిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ రాజీవ్, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందచేశారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ ఆగస్టు 27 నుండి 29 వ తేదీ వరకు జరిగే శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

## ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 26)


ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ పరీక్ష నుంచి మినహాయించాలని డిమాండ్ చేస్తూ ఏపీటీఎఫ్ 1938 ఆధ్వర్యంలో బుధవారం మార్కాపురం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 23(1)ను సవరించి ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలని కోరారు. ప్రత్యేక టెట్‌లో అందరికీ 40 శాతం ఉత్తీర్ణత మార్కులు నిర్ణయించాలని, ఉపాధ్యాయులు బోధించే సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలనే పరీక్షలో ఇచ్చేలా సిలబస్‌లో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. టెట్ పరీక్షలను ఆన్‌లైన్‌కు బదులుగా ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని, ఇన్‌సర్వీస్ టెట్‌ను డిసెంబర్ నెలలో నిర్వహించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జాతీయ కార్యదర్శి కేవీజీ కీర్తి, మార్కాపురం జిల్లా అధ్యక్షుడు రాచేటి సంజీవ్‌కుమార్, గౌరవాధ్యక్షుడు మంద బాలరాజు, తర్లుపాడు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్సీ కుమార్, యు సుధాకర్‌తో పాటు పలువురు ఏపీటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజానికి హితవు కలిగించేది సాహిత్యం




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 26)

సమాజానికి హితవు కలిగించేది సాహిత్యం అని ప్రముఖ రచయిత, ట్రాన్స్లేటర్ ప్రొఫెసర్ కే జోబ్ సుదర్శన్ అన్నారు. పట్టణంలోని సమర్పణ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన రైటర్స్ వర్క్ షాప్ లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సాహిత్యం సమాజానికి చేసిన మేలులు గుర్తు చేశారు. వాడుకభాషలో క్రైస్తవ సాహిత్యం ద్వారా సమాజానికి నిత్యజీవ మార్గం గూర్చి అందరికీ అర్థం అయ్యేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూషణం అధ్యక్షత వహించగా, శంకర్, అభిషేక్, అనిల్, మోహన్ బాబు తదిరులు పాల్గొన్నారు.





ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ
# వెలుగు


ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

27.08.26 గురువారం


## ప్రజల కల సాకారం దిశగా వెలుగొండ ప్రాజెక్ట్

### ప్రాజెక్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యేలు





(షణ్ముఖ వెలుగు, దోర్నాల, ఆగస్టు 26)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి, నీటిని విడుదల చేసి జాతికి అంకితం చేయనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా దోర్నాల మండలం గంటవానిపల్లి గ్రామం వద్ద ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు, యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ముఖ్యమంత్రి టూర్ కోఆర్డినేటర్ రఘు ,వెలిగొండ ప్రాజెక్ట్ అధికారులు, దోర్నాల మండల నాయకులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్, వెలిగొండ ప్రాజెక్ట్ పనులు, ఫీడర్ కెనాల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ఇతర అంశాలపై అధికారులతో సమీక్షించారు. వెలిగొండ జలాలతో యర్రగొండపాలెం నియోజకవర్గ రైతుల చిరకాల స్వప్నం సాకారం కానున్న ఈ చారిత్రాత్మక ఘట్టానికి నియోజకవర్గ ప్రజలు, రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని గూడూరి ఎరిక్షన్ బాబు పిలుపునిచ్చారు.

## వెలిగొండ ప్రాజెక్టు నీటి విడుదల సందర్భంగా కృతజ్ఞతగా 1000 బైకులతో భారీ ర్యాలీ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 26)

ఈ నెల 31వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదల సందర్భంగా కృతజ్ఞతగా బుధవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కూటమి నేతల ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలో 1000 బైకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీకి నియోజకవర్గంలోని కూటమి శ్రేణులు, రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మొదటిగా మార్కాపురం పట్టణంలోని శ్రీ అల్లూరు పోలేరమ్మ గుడి వద్ద నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ బైక్ ర్యాలీ తర్లుపాడు రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్, కోర్ట్ సెంటర్, కంభం బస్టాండ్, దోర్నాల బస్టాండ్, సప్తగిరి సెంటర్, తూర్పు వీధి మీదుగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల అయిన వెలుగొండ ప్రాజెక్టు 1996వ సంవత్సరంలో నారా చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేశారని అనంతరం పలు ఇబ్బందులను దాటుకొని ఈ నెల 31వ తేదీన ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవం జరుపుకోవడం ఈ ప్రాంత ప్రజలకు పట్టరాని సంతోషంతో ఉన్నారని అన్నారు. (తరువాయి 4లో...)





## లోకేష్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 26)

ఈ నెల 28న ఒంగోలు నియోజకవర్గంలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు బుధవారం పర్యటన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లోకేష్ బృందం సభ్యులు, పోలీసు, మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి పర్యటన రూట్‌మ్యాప్‌ను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. కిమ్స్ జంక్షన్‌లో మహనీయుల విగ్రహాల ప్రారంభోత్సవం, రంగారాయుడు చెరువు వద్ద రూ.424 కోట్ల (తరువాయి 4లో...)

## భారీగా సెల్ ఫోన్స్ రికవరీ బాధితుల కళ్ళలో ఆనందం

### పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు

### సిఐ రాజేష్, ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పంపిణీ





(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, ఆగస్టు 26)

మండలంలో విలువైన సెల్ ఫోన్స్ పోగొట్టుకొని నిస్సహాయ స్థితిలో పోలీసులను ఆశ్రయించిన బాధితులకు న్యాయం జరిగింది. రూ.2,25,000 విలువైన 22 సెల్ ఫోన్‌లు పొదిలి సిఐ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రీకాంత్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా సెల్ ఫోన్ బాధితులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసలు మా సెల్ ఫోన్స్ తిరిగి వస్తాయన్న ఆశలు వదులుకున్నామని, పోలీసుల కృషితో తమ విలువైన సెల్ ఫోన్లు తమ చేతికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. విలువైన సెల్ ఫోన్స్ పోగొట్టుకున్నప్పుడు అధైర్య పడకుండా తగిన ఆధారాలతో పోలీసులను సంప్రదించాలని సిఐ రాజేష్ విజ్ఞప్తి చేశారు.

## ఆంజనేయస్వామిని దర్శించుకున్న సోల్లేటి వెంకట రమణ కుటుంబ సభ్యులు

### పూలబుకే, శాలువాతో ఘనంగా సత్కరించిన అర్యవైశ్య సంగం అధ్యక్షులు రమణ ఫ్యామిలీ



(షణ్ముఖ వెలుగు, బద్వేలు, ఆగస్టు 26)

నెల్లూరు జిల్లా బుచ్చి నుండి బెంగుళూరు కు వెళుతు మార్గ మధ్యలో బద్వేలు పట్టణంలో సోల్లేటి వెంకట రమణ వారి సతీమణి ధనలక్ష్మికి కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ సతీమణి ధనలక్ష్మి కుటుంబ సభ్యులు వారికి పూలబొకే, శాలువాతో సత్కరించారు. అనంతరం బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో వేలసియున్న శ్రీ మహాలక్ష్మి, గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి వారిని ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, ఆర్యవైశ్య ప్రముఖులు సొల్లేటి వెంకటరమణ, వారి సతీమణి ధనలక్ష్మి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వల్లశీ కొండు వెంకటరమణ, వేద పండితులు వీరేశాచార్య ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో దంపతులకు శేషవస్త్రం కప్పి, వేద మంత్రోచ్చారణల నడుమ ఆశీర్వచనాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సొల్లేటి వెంకటరమణ గత కొన్ని సంవత్సరాలుగా ఆధ్యాత్మిక, సామాజిక రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం బెంగళూరులో స్థిరపడినప్పటికీ, తన సొంత ప్రాంతంపై ఉన్న మమకారంతో ఇక్కడి ప్రజలకు నిరంతరం అండగా నిలుస్తున్నారు. ఆపదలో ఉన్నవారికి తనవంతు సహాయ సహకారాలు అందించడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారు. స్థానిక వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారం పొందిన తక్షణమే స్పందిస్తూ, అవసరంలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందజేస్తూ తన ఉదారతను చాటుకుంటున్నారు. ఇటీవల విజయవాడలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న వైశ్య భవన నిర్మాణానికి కూడా సొల్లేటి వెంకటరమణ దంపతులు రూ.1,01,116 విరాళంగా అందజేశారు. వారి సామాజిక స్పృహను, దాతృత్వాన్ని గుర్తించిన ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తులసి వెంకట శివ నారాయణ, కెవి సుబ్బారావు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండ ప్రాజెక్టు నీటి విడుదల సందర్భంగా కృతజ్ఞతగా 1000 బైకులతో భారీ ర్యాలీ





వైసిపి నాయకులు నిర్వాసితులను రెచ్చగొట్టాలని చూస్తున్నారని, కానీ ఇప్పటికే రూ.768 కోట్ల రూపాయలు నిర్వాసితులకు పరిహారంగా చెల్లించడం జరిగిందన్నారు. ప్రతి నిర్వాసితునికి న్యాయం జరుగుతుందని, ఈ విషయంలో ఎవరు ఎటువంటి అపోహలకు లోను కావద్దన్నారు. ముంపు గ్రామాల ప్రజలు త్యాగధనులని, వారి వలన నాలుగు లక్షల 60 వేల ఎకరాలకు సాగునీరు, 22 లక్షల మందికి త్రాగునీరు అందించడం జరుగుతుందని, వారి త్యాగాలు వెలకట్టలేనివి అని అన్నారు. ఈ నెల 31వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్ట్ నుండి నీటి విడుదల చేసి జల హారతి కార్యక్రమంలో పాల్గొంటారని తలెపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ విచ్చేసి విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, యువ నాయకులు కందుల విగ్నేష్‌రెడ్డి, మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బిజెపి జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ం






# లోకేష్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు

తాగునీటి పథకం శంకుస్థాపన, కార్యకర్తల సభ వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. మంత్రి పర్యటనకు వచ్చే ప్రజలు, కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. పర్యటనను ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి, అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత రైతు కూలీ సంఘం 9వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

## ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు పిలుపు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)**

సెప్టెంబరు 11, 12 తేదీలలో అనంతపురంలో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర 9వ మహాసభలను జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు రైతులు, కూలీలకు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని మాదాల నారాయణస్వామి స్మారక భవన్‌లో మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు మొదటి రోజు సెప్టెంబర్ 11వ తేదీ మాజీ మంత్రి, సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రిశ్వరరావు ప్రారంభోపన్యాసం చేస్తారని, భూసంస్కరణలు అమలు తీరుతెన్నులపై అఖిలభారత రైతు కూలీ సంఘం జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య ఉపన్యసిస్తారని, జాతీయ మహాసభల ముసాయిదా వివరణ అఖిల భారత రైతు కూలి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రమిందర్ సింగ్ పాటియాల వివరిస్తారన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగం కార్పొరేటీకరణ వ్యతిరేకంగా, భారతదేశ రైతులను దెబ్బకొట్టే విధంగా అమెరికాతో భారత ప్రభుత్వం చేసుకున్న వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా, రైతులు పండించిన పంటలకు ప్రధానంగా పొగాకు, మొక్కజొన్న తదితర పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా వ్యాపారస్తుల ప్రయోజనాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చర్చలు జరిపి కార్యచరణ రూపొందిస్తారన్నారు. అందువలన రైతులు, కూలీలు విరివిగా హాజరై ఈ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కే నాంచార్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి కే హనుమంతరావు, జిల్లా ఉపాధ్యక్షులు సిఎస్ సాగర్, ఐయఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ మోహన్, పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ఎల్ రాజశేఖర్, ఐఎఫ్‌టియు నాయకులు, వి రామ్మోహన్, ప్రగతిశీల మహిళా సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి పద్మ, తదితరులు పాల్గొన్నారు.




# రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలతో వైద్య సిబ్బంది నిరసన




**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఆగస్టు 26)**

కాంట్రాక్ట్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) పిలుపు మేరకు బి మఠం మండలంలోని పలుగురాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిరసన తెలిపిన సిబ్బంది మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్ట్ వ్యవస్థలో చాలీచాలని వేతనాలతో సేవలు అందిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఉద్యోగాలను ప్రభుత్వం తక్షణమే రెగ్యులర్ చేయాలని, ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు కాంట్రాక్టు ఉద్యోగులకు 100 శాతం గ్రాస్ శాలరీ చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికై ఈ నెల 27 వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహిస్తామని, సెప్టెంబర్ 8 వరకు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర జేఏసీ ఆదేశాల మేరకు విధుల బహిష్కరణకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ ఖలీల్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్ తో పాటు పలువురు వైద్య సిబ్బంది పాల్గొని నిరసనకు పూర్తి మద్దతు తెలిపారు.

# ‘2 ఏళ్ల నమ్మకం’ తో ప్రతి ఇంటికీ అభివృద్ధి ఫలాలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**(షణ్ముఖ వెలుగు, మార్టూరు, ఆగస్టు 26)**

రెండు సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఇంటింటి పర్యటనకు శ్రీకారం చుట్టారు. బుధవారం ‘2 ఏళ్ల నమ్మకం’ కార్యక్రమంలో భాగంగా మార్టూరు, వలపర్లలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు , నియోజకవర్గంలో రెండేళ్లలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూపొందించిన కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వ పాలనలో రెండేళ్లలో జరిగిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. గత పాలనలో ఎదురైన ఇబ్బందులు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు, గ్రామాల్లో చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధిని తెలియజేశారు. ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే ఏలూరి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజల నుంచే తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల ఆదరణ, విశ్వాసమే తనకు బలమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. రాబోయే రోజుల్లోనూ పర్చూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకుని రక్తదాన శిబిరం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)

మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకుని హెచ్‌సీజీ, ఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్, నవ్య బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలులో రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, రక్తదాతలు, ప్రజలు పాల్గొని స్వచ్ఛంద రక్తదానానికి తమ మద్దతు తెలిపారు. అవసరమైన సమయంలో రోగులకు రక్తం అందుబాటులో ఉండేలా చూడటంతో పాటు, స్వచ్ఛంద రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, ప్రకాశం జిల్లా పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకుడు, రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్, తదితరులు హాజరై కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ రియాజ్, డాక్టర్ సీతారామయ్య, కంది రవిశంకర్ మాట్లాడుతూ రక్తదానం అనేది ఒకరి ప్రాణాలను కాపాడేందుకు మనం చేయగలిగే గొప్ప సామాజిక సేవల్లో ఒకటి. హెచ్‌సీజీ, ఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్, నవ్య బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజలను ఒక మంచి సామాజిక సేవా కార్యక్రమం కోసం ఏకం చేసింది. రక్తదాతలు, వైద్యులు, సిబ్బంది, నిర్వాహకులను అభినందిస్తున్నామన్నారు. ఈ రక్తదాన శిబిరంలో హెచ్‌సీజీ, ఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్‌కు చెందిన సుమారు 50 మంది సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఆసుపత్రి సిబ్బంది పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో డాక్టర్ రఘునందన్–రేడియేషన్ ఆంకాలజిస్ట్, డాక్టర్ రాజేష్–మెడికల్ ఆంకాలజిస్ట్, డాక్టర్ యశ్వంత్–సర్జికల్ ఆంకాలజిస్ట్, మెహర్–మార్కెటింగ్ మేనేజర్‌తో పాటు ఇతర వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మరియు ఆసుపత్రి సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. పలువురు సిబ్బంది స్వయంగా రక్తదానం చేసి, ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారు. క్యాన్సర్‌తో పాటు అనేక క్లిష్టమైన వ్యాధులతో బాధపడుతున్న రోగులకు చికిత్స సమయంలో రక్తం లేదా రక్తంలోని వివిధ భాగాలు అవసరమయ్యే సందర్భాలు ఉంటాయి. అందువల్ల రక్తం అవసరమైన సమయంలో అందుబాటులో ఉండేందుకు నిరంతర స్వచ్ఛంద రక్తదానం ఎంతో కీలకమని నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఒక్కరి చిన్న సహకారం కలిసి అనేక మంది రోగుల చికిత్సకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. హెచ్‌సీజీ, ఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ సిఓఓ సాతులూరి నరసింహమూర్తి మాట్లాడుతూ ఆరోగ్య సేవలు ఆసుపత్రిలో చికిత్స అందించడంతో మాత్రమే పరిమితం కావు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, అవసరమైన సమయంలో సమాజం ఒకరికొకరు అండగా నిలిచేలా ప్రోత్సహించడం కూడా మా బాధ్యత. స్వచ్ఛంద రక్తదానంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో హెచ్‌సీజీ, ఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్, నవ్య బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించాయి అని తెలిపారు. మదర్ థెరిసా జీవితంలో సేవ, కరుణ, మానవతా విలువలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఆమె జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం ద్వారా ఆ విలువలను సమాజ సేవ రూపంలో ఆచరణలోకి తీసుకురావడానికి హెచ్‌సీజీ, ఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు నవ్య బ్లడ్ బ్యాంక్ చేసిన ప్రయత్నానికి విశేష స్పందన లభించింది. రక్తదాన శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, వైద్యులు, రక్తదాతలు, ఆసుపత్రి సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలకు హెచ్‌సీజీ, ఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్, నవ్య బ్లడ్ బ్యాంక్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్యం మరియు సంక్షేమం కోసం అవగాహన, సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.









# మంత్రి లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)

రాష్ట్ర విద్యా, ఐటీ మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఈ నెల 28న ఒంగోలులో చేపట్టనున్న పర్యటనను గ్రాండ్ సక్సెస్ చేయాలని స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంత్రి లోకేష్ పర్యటనను పురస్కరించుకుని నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. రవిశంకర్ గ్రూప్ చతుర్వాటికలో హోటల్ రాడిసన్ భూమిపూజ కార్యక్రమంతో పాటు, బైపాస్ రోడ్డులోని కిమ్స్ ఆస్పత్రి వద్ద నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 150 సంవత్సరాల ఉత్సవాల కార్యక్రమాలు, విగ్రహావిష్కరణలు, అనంతరం జరిగే ర్యాలీను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు దామచర్ల తెలిపారు. ప్రతి డివిజన్ నుంచి కనీసం 50 బైకులతో తెలుగు తమ్ముళ్ళ సిద్ధం కావాలని నాయకులకు సూచించారు. ఎక్కడైతే నాయకులకు బాధ్యతలు అప్పగించారో అక్కడే పూర్తి బాధ్యతతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నగరంలో మంత్రి నారా లోకేష్ విస్తృతంగా పర్యటించనున్న నేపథ్యంలో ప్రతి కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగేలా, నగర వీధుల్లో భారీ ర్యాలీతో మంత్రి లోకేష్ కు స్వాగత ఏర్పాట్లు చేస్తున్నామని దామచర్ల పేర్కొన్నారు. టీడీపీ కార్యకర్తలు సమన్వయంతో కదిలి మంత్రి పర్యటనను ఒంగోలు చరిత్రలో గుర్తుండిపోయేలా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాచగొర్ల వెంకటరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, మాజీ మేయర్ గంగాడ సుజాత, వేమూరి సూర్యనారాయణ, సింగరాజు రాంబాబు, శ్రీరామ్ మూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ యక్కల తులసీరావు, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో

# టెట్ బైకు జాత పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)




యుటిఎఫ్ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై అధ్యక్షతన యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో టెట్ పై ప్రకటించిన బైకు జాత పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి, పెన్షన్ ఫోరం నాలుగవ జోన్ కన్వీనర్ డి వీరాంజనేయులు హాజరైనారు అనంతరం మాట్లాడుతూ యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఈనెల 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లా కేంద్రాలలో డివిజన్ కేంద్రాలలో మండల కేంద్రంలో బైకు జాతాలు నిర్వహించాలని, 31 వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చెయ్యాలని, సెప్టెంబర్ నెల మూడవ తేదీన విజయవాడలో అమరణ నిరాహార దీక్షలో పాల్గొనాలని రాష్ట్ర సంఘం పిలుపునిచ్చిందని తెలియజేసినారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పెషల్ టెట్ నోటిఫికేషన్‌లో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపులు ఇవ్వాలని అనగా 2010 కి ముందు అపాయింట్మెంట్ అయినా వారికి పూర్తిగా టేట్టు పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని కారణం 2010 నుండి టెట్టు పరీక్షను ఎన్‌సిటిఈ వారు ప్రవేశపెట్టారు. కనుక వారికి పూర్తి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వాలు ఉన్నందున తక్షణమే విద్యాశాఖ మంత్రి స్పందించి కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద జోషితో మాట్లాడి రాష్ట్రంలో ఉపాధ్యాయులు అందరికీ పూర్తిస్థాయిలో మినహాయింపు ఇవ్వమని కోరాలన్నారు. పక్క రాష్ట్రం తమిళనాడులో అసెంబ్లీ తీర్మానం చేసినట్టు మన రాష్ట్రంలో కూడా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలన్నారు. ప్రపంచంలో గాని, భారతదేశంలో గాని, ఏ డిపార్ట్మెంట్లో గాని, ఏ ఉద్యోగి కైనా, డాక్టర్లు ,ఇంజనీర్లకు న్యాయ జడ్జీలకు, పోలీసు మిలటరీ ఏ విభాగాల్లోనైనా ఉద్యోగాలు చేరిన 25 సంవత్సరాల తర్వాత మరల పరీక్ష పాస్ కావాలని పరీక్షలు పెట్టడం ప్రపంచ దేశాల్లో గాని, రాష్ట్రాల్లో గాని, వివిధ శాఖల్లో ఎక్కడ లేదని, చాలా విడ్డూరంగా, హాస్యాస్పదంగా, అశాస్త్రీయంగా ఉందన్నారు. దీనిని న్యాయ కోవిదులు, రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర ప్రభుత్వ అధికారులు, మేధావులు ఒకసారి ఆలోచించి దీని పైన ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించి ఇన్సరీస్ ఉపాధ్యాయులకు పూర్తి ఉద్యోగ, సామాజిక భద్రత కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సుమారు 55 సంవత్సరాలు పై బడిన ఉపాధ్యాయులు ఇప్పుడు విద్యార్థులకు ఒక పక్క చదువు చెపుతూ మరల వీరు వీరికి సంబంధం లేని సబ్జెక్టు అంశాలను చదివి పరీక్షలు పాస్ కావడం చాలా కష్టతరంగా ఉంది. విద్యార్థులకు బోధించని సబ్జెక్టులను చదివించడం ఎంతవరకు శాస్త్రీయత? ఉద్యోగంలో కొనసాగాలన్నా ప్రమోషన్ పొందాలన్నారు. కచ్చితంగా టెట్ పరీక్ష పాస్ కావాలి అనే నిబంధనను ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ ప్రతి నెల క్లస్టర్ సమావేశాలు, కొత్త టెస్ట్ బుక్ మీద వర్క్ షాపులు, వివిధ అంశాల మీద ట్రైనింగ్ క్లాసులు, ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వేలు రకరకాల ఆన్లైన్ ట్రైనింగ్ క్లాసులు నిర్వహిస్తూ ఉపాధ్యాయులను చైతన్యం చేస్తుందని అన్నారు. ఇప్పుడు ఈ టెట్ పరీక్ష ఖచ్చితంగా ఉపాధ్యాయులు పాస్ కావాల్సిందే అన్న తర్వాత ఉపాధ్యాయులు మానసికంగా ఆందోళన చెందుతూ గందరగోళ పరిస్థితులలో కుటుంబాలు, పాఠశాలలు అధ్వానంగా తయారవుతున్నాయి. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు వై వెంకట్రావు, జిల్లా సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి, యుటిఎఫ్ పెన్షన్ ఫోరం కన్వీనర్ డి వీరాంజనేయులు, జిల్లా సెక్రెటరీ సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి, ఆల్ ఫ్రెండ్స్ ప్రకాశం జిల్లా జనరల్ సెక్రెటరీ జి రాంబాబు, ఒంగోలు టౌన్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి హరిబాబు, కొత్తపట్నం మండల అధ్యక్షుడు తాత వెంకటేశ్వర్లు, మద్దిపాడు మండల అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, కొల్లిబోయిన శ్రీనివాసరావు, గాదె శేశిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు దశాబ్దాల సీపీఐ పోరాటాల ఫలితమే వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ తుది రూపం

## నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలి
## క్రెడిట్ చోరీకి తాపత్రయ పడుతున్న ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం
## ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 26)**

నిత్యం కరవు కటాకాలకు నిలయమైన మార్కాపురం జిల్లా ప్రజలకు కృష్ణా జలాలను తరలించడం ద్వారానే శాశ్విత పరిష్కారం లభిస్తుందని గుర్తించి, అందు కోసం నాలుగు దశాబ్దాలుగా సిపిఐ రాజీలేని పోరాటాల ఫలితంగానే పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు తుది దశకు చేరుకుని, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ స్పష్టం చేశారు. పట్టణంలోని పూల సుబ్బయ్య నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1996లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన అయితే చేశారు కానీ, ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయకుండా కాలక్షేపం చేశారని విమర్శించారు. తీరా ఇప్పుడు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది తానేనని, పూర్తి చేసింది కూడా తానేనని చంద్రబాబు చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ నెల 31 న నల్లమల సాగర్‌కు 10.5 టీఎంసీల నీటిని విడుదల చేసి ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్నామని ప్రభుత్వం ఆర్భాటం చేయడం సరికాదన్నారు. నల్లమల సాగర్ పూర్తి నిల్వ సామర్థ్యం 53.5 టీఎంసీలు కాగా, కేవలం 10.5 టీఎంసీల నీరు విడుదల చేయడం వల్ల అది డెడ్ స్టోరేజ్ స్థాయిలోనే ఉంటుందని, దీంతో సాగు, తాగునీటి అవసరాలకు ఆశించిన ప్రయోజనం కలగదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావాలంటే మరో రూ.4 వేల కోట్ల మేర నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. నిర్వాసితుల పునరావాసం, పునరావాస పరిహారం (ఆర్అండ్ఆర్) ప్యాకేజీ కోసం కూడా తగిన నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు కడప జిల్లాలోని 32 మండలాలు సస్యశ్యామలం కావడంతో పాటు 20 లక్షల మంది ప్రజలకు త్రాగు నీరు అందుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం సిపిఐ నాయకులు పూల సుబ్బయ్య, గుజ్జుల ఎల్లమందరెడ్డి,రావులపల్లి చెంచయ్య, సానికొమ్ము కాశిరెడ్డి, తుపాకుల బసవయ్య లు తుది శ్వాస వరకు అవిరళ కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. నాటి ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వే చేసేందుకు పూల సుబ్బయ్య పేరుతో జీవో విడుదల చేయడం జరిగిందన్నారు. రాజధాని నిర్మాణానికి ఇప్పటికే రూ.35 వేల కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం, మరో రూ.35 వేల కోట్లు సమీకరించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో నిర్వాసితుల ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కోసం అదనంగా రూ.200 కోట్లు కేటాయించేందుకు మీనమేషాలు లెక్కిస్తుందని విమర్శించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యి ఖాళీ చేసేనాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ అర్హులుగా గుర్తించి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందించాలని తమ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రస్తుతం నిర్వాసితులకు ఇస్తున్న రూ.12.50 లక్షలతో ఇల్లు నిర్మించుకోవడం అటుంచి, 100 గజాలు ఖాళీ స్థలం కూడా కొనడం సాధ్యం కాదని అన్నారు. కావున ప్యాకేజీని పెంచి పూర్తిస్థాయిలో పునరావాసం కల్పించాలని కోరారు. ప్రాజెక్టు నిర్మాణంతో పాటు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అదనంగా నిధులు మంజూరు చేసి, పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా ప్రాజెక్టు కోసం పోరాడిన ప్రజలు, కమ్యూనిస్టు ఉద్యమం చేసిన కృషిని విస్మరించి రాజకీయ ప్రచారానికి ప్రాధాన్యం ఇవ్వడం తగదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాయకులు కేవీ కృష్ణగౌడ్, నియోజకవర్గ పార్టీ కార్యదర్శి ఎస్‌కె ఖాశీం, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పవన్ కళ్యాణ్, పార్టీ నాయకులు బాణాల రామయ్య,డి. కేశవ రావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

## మాచర్లలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు, ఉపాధ్యాయుల భారీ నిరసన ర్యాలీ

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 26)**


విద్యార్థుల ప్రవర్తన, ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులు, పాఠశాలల్లో భద్రతా పరిస్థితుల పై ఆందోళన వ్యక్తం చేస్తూ మాచర్ల పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు బుధవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మాచర్ల పట్టణంలోని రింగ్ రోడ్డు సెయింట్ జేవియర్ స్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీలో పెద్ద సంఖ్యలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇటీవల నల్గొండ జిల్లా మల్లేపల్లిలో ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య ఘటన తీవ్ర ఆందోళన కలిగించిందని, అలాగే విశాఖపట్నంలో ఎల్‌కేజీ విద్యార్థి మృతి ఘటన కూడా దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. వరుస ఘటనల నేపథ్యంలో ఉపాధ్యాయుల్లో భయాందోళనలు నెలకొన్నాయని తెలిపారు. ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను క్రమశిక్షణతో పెంచడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులను సోషల్ మీడియా ప్రభావం నుంచి దూరంగా ఉంచడంతో పాటు వారి నడవడిక, స్నేహితుల పరిచయాలు, ప్రవర్తనలో మార్పులను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు కలిసి పనిచేయాలని కోరారు.మాచర్ల పట్టణంలో మొత్తం 48 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని, వాటిలో వేలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు సురక్షితమైన వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని పాఠశాలల్లో భద్రతా ప్రమాణాలను పటిష్టం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎంఈఓ ఎంవిఐ, డి జయరాం, కే శ్రీనివాసరావు, ఏపీయూఎస్ హెచ్ఎంఏ అధ్యక్షుడు కేవి రమణ, నరసింహ, ఎన్ శ్రీనివాస్, జైస్వాల్ శాస్త్రి, బి వెంకటరెడ్డి, ఎస్‌కె జాని, మండాది రాజు, హారిక మేడం, దుర్గా శ్రీనివాస్, చైతన్య ప్రిన్సిపల్, కేటిఎస్ హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.








## వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సమావేశమైన అట్లూరు మండల వైసీపీ నేతలు





**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఆగస్టు 26)**

తాడేపల్లిలోని వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కడప జిల్లా, బద్వేల్ నియోజకవర్గం, అట్లూరు మండలం వేములూరు గ్రామానికి చెందిన పలువురు వైఎస్ఆర్‌సీపీ నేతలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వేములూరు పంచాయతీ అధ్యక్షులు పళ్లెం యల్లారెడ్డి నేతృత్వంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు రాచపల్లె గంగిరెడ్డి, సంపతీ సాంబ, దున్నుతుల ముని సుబ్బారెడ్డి తదితరులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి పూలబోకేలు అందించి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తమ ప్రాంత పరిధిలో సమస్యలు, స్థానిక పరిస్థితులను వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు నాయకులు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి నాయకులకు సూచించారు.

## దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి



**(షణ్ముఖ వెలుగు, వలేటివారిపాలెం, ఆగస్టు 26)**

మండలంలోని అమ్మపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు మార్తాల సుబ్బారెడ్డి తల్లి రోశమ్మ దశదినకర్మ బుధవారం జరిగింది. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై రోశమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. సుబ్బారెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, కర్నా కృష్ణారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 26)**

ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి సత్వర పరిష్కారం చూపడమే లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం మార్టూరు, క్యాంపు కార్యాలయం, వలపర్ల, దర్శి, భీమవరం, దుద్దుకూరు గ్రామాల్లో పర్యటించిన ఆయన ప్రజలతో మమేకమయ్యారు. ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తున్నారు. గ్రామాల్లో నెలకొన్న రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వ్యక్తిగత సమస్యలు తదితర అంశాలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు చెప్పిన సమస్యలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఓపికగా విని, సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడారు. అర్జీలను పరిశీలించి నిబంధనల మేరకు తక్షణ చర్యలు చేపట్టి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి వారి వద్దకే వెళ్లడం, అర్జీలను స్వీకరించి పరిష్కారం చూపడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధితో పాటు సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలతో ఆత్మీయంగా మమేకమైన ఎమ్మెల్యే ఏలూరి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, భరోసా కల్పించారు.

# గొట్టిపడియ అక్కచెరువు తండా గ్రామ వాసులకు ఇళ్ల పట్టాల పంపిణీ







**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 26)**

వెలుగొండ ప్రాజెక్ట్ పునరావాస గ్రామాలైన గొట్టిపడియ, అక్కచెరువు తండా గ్రామ వాసులకు బుధవారం మార్కాపురం కలెక్టరేట్లో ఇళ్లపట్టాలను జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పునరావాస గ్రామాల్లో మిగిలిన వారందరికీ ఇళ్ల పట్టాలు అందజేయాలని లక్ష్యంలో భాగంగా ఈరోజు రెండు గ్రామాల ప్రజలకు ఈ పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మిగిలిన వారికి సైతం ప్రణాళిక ప్రకారం అతి త్వరలో ఈ పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. పట్టాలు అందుకున్న వారు పునరావాస కాలనీల్లో త్వరగా ఇల్లు ప్రారంభించాలని కోరారు. ప్రాజెక్టు కోసం ఇల్లు, పొలాలు త్యాగం చేసిన మీ అందరికీ నాలుగు జిల్లాల ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం పునరావాస గ్రామాల ప్రజలకు రూ. 768 కోట్లు అందజేయడం జరిగిందన్నారు. మిగిలిన వారికి సైతం అతి త్వరలో పరిహారం అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. అదే విధంగా అక్కడ నుంచి తరలివచ్చే పునరావాస గ్రామ ప్రజలు ఎక్కడ నివాసం ఉండేది స్పష్టంగా తెలియజేయాలన్నారు. మూడు దశాబ్దాల కల నెరవేరబోతున్న తరుణంలో ఇది ప్రజలందరికీ శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగొండ ప్రాజెక్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ముత్తుములను మర్యాదపూర్వకంగా కలిసిన కొమరోలు నూతన ఎస్ఐ నాగేంద్ర



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 26)**

గిద్దలూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని కొమరోలు మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన నాగేంద్ర మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్ఐకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి, మండలంలో శాంతిభద్రతల పట్ల పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్‌రెడ్డిని కూడా మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఆటోలో మరిచిపోయిన బ్యాగు అందజేత



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)**

మంగళవారం సాయంత్రం అమమనబ్రోలు గ్రామానికి చెందిన దురిశాల శ్రీదేవి ఒంగోలు నగరంలోని గాంధీ రోడ్డులో ఆటోలో ప్రయాణించిన సమయంలో బంగారం, వెండి వస్తువులతో కూడిన హ్యాండ్ బ్యాగ్‌ను ఆటోలోనే మరచిపోయారు. ఆ బ్యాగ్‌లో సుమారు రూ.2 లక్షల విలువైన బంగారం, వెండి వస్తువులు ఉన్నాయి. ఒంగోలు వన్‌టౌన్ పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించి, ఆటోను గుర్తించి, శ్రీదేవి నగలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకుని బుధవారం ఆమెకు తిరిగి అప్పగించారు. తన విలువైన నగలు, ఇతర వస్తువులను సురక్షితంగా తిరిగి అందించిన ఒంగోలు వన్‌టౌన్ పోలీసులకు శ్రీదేవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో ఘనంగా ప్రారంభమైన "కౌశలం" ప్లేస్‌మెంట్ డ్రైవ్

## పెద్ద ఎత్తున హాజరైన ఉద్యోగార్థులు
## 138 మంది ఉద్యోగాలకి ఎంపిక







**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 26)**

జిల్లా కలెక్టర్ పి రాజబాబు ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లాలోని నిరుద్యోగాన్ని తరిమికొట్టి యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉన్నత సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన ప్రతిష్ఠాత్మక "కౌశలం" కార్యక్రమం ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్ నందు నిర్వహించిన ప్రైవేట్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ అత్యంత వైభవంగా ప్రారంభమైంది. జిల్లా స్వర్ణ గ్రామం-స్వర్ణ వార్డు శాఖ అధికారి వి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ, స్వర్ణ గ్రామం-స్వర్ణ వార్డు శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ పి రాజబాబు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు టీచర్స్, పోలీస్ వంటి ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపడుతూనే, మరో వైపు ప్రైవేటు రంగాలు, వర్క్ ఫ్రమ్ హోమ్ 'కౌశలం' వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని స్పష్టం చేశారు. ఇప్పటివరకు 'కౌశలం' ప్లేస్‌మెంట్ కార్యక్రమాల ద్వారా 10,000 మందికి పైగా యువత వివిధ ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాలకు ఆసరాగా నిలిచారని తెలిపారు. నిరుద్యోగులను గుర్తించి, నైపుణ్య శిక్షణ అందించి, తగిన ఉద్యోగానికి అనుసంధానించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఈ సువర్ణ అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. కష్టపడటం, నైపుణ్యం పెంపొందించుకోవడం, పట్టుదలతో ముందుకుసాగడమే విజయానికి మూలసూత్రమని, జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని అందుకొని తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ పి రాజబాబు మాట్లాడుతూ 'కౌశలం' వేదిక ద్వారా యువత అర్హతలను, నైపుణ్యాలను పూర్తిస్థాయిలో మూల్యాంకనం చేసి పారదర్శక పద్ధతిలో రిక్రూట్‌మెంట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విదేశాల్లో యువత చిన్న వయస్సు నుంచే స్వశక్తితో జీవిస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తారని, అదే విధంగా మన యువత కూడా విద్యతో పాటు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఆధారితంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రారంభంలోనే అధిక వేతనాలు, సౌకర్యాలు ఆశించకుండా కష్టపడి పనిచేసే మనస్తత్వాన్ని అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మార్గదర్శనం చేశారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు మాట్లాడుతూ స్థానిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రకాశం జిల్లా యువతను తీర్చిదిద్ది వారికి స్థానికంగానే కాకుండా పారిశ్రామిక ప్రాంతాల్లో ఉపాధి కల్పించడం అభినందనీయమన్నారు. యువతలో ఆత్మవిశ్వాసం, నిబద్ధత పెరిగినప్పుడే విజయం సొంతమవుతుందని, అర్హత కలిగిన ప్రతి నిరుద్యోగి ఈ సదుపాయాన్ని అందుకోవాలని సూచించారు. గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్ ప్రతినిధి రాంబాబు మాట్లాడుతూ తాను స్వగ్రామం ఒంగోలులోనే పుట్టి పెరిగి, ఇదే కంపెనీలో ఒక సాధారణ ఉద్యోగిగా చేరి నిరంతర శ్రమతో నేడు డిప్యూటీ మేనేజర్ స్థాయికి ఎదిగానని గుర్తుచేసుకుంటూ యువతలో స్ఫూర్తి నింపారు. ఈ జాబ్ డ్రైవ్ ద్వారా నాయుడుపేటలోని గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్‌లో ఫౌండ్రీ, మెషిన్ షాప్ విభాగాల్లో 750 ఖాళీల భర్తీ ప్రక్రియ సాగుతోందని, ఎంపికైన 1,204 మంది అభ్యర్థులకు ఈ సాయంత్రమే నియామక పత్రాలు అందించి వచ్చే సోమవారమే విధుల్లో చేరేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వీరికి రూ. 15,500 నుండి రూ. 16,500 వేతనంతో పాటు ఉచిత భోజనం, వసతి, రవాణా, ఈఎస్ఐ, ఈపీఎస్, 6 నెలల సేవ తర్వాత 'ఎంటీఏ సెర్బియా' (యూరోప్)లో ఒక సంవత్సరం పాటు ఉచిత శిక్షణ పొందే అంతర్జాతీయ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి, ఓఎన్‌యుడీఏ చైర్మన్ షేక్ రియాజ్, ఏఎంసి చైర్మన్ వెంకట్రావు, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, ప్రతిష్ఠాత్మక గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్ డిప్యూటీ మేనేజర్ రాంబాబు, గురుసాయి, ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన ఉద్యోగార్థులు పాల్గొన్నారు.

# ఓ కేసులో నిజాలు తేల్చిన ప్రొద్దుటూరు ఏఎస్పీ విభూ కృష్ణ

## ఓబులేసు, కోడూరు సతీష్‌లది హత్య కాదు ప్రమాదవశాత్తు మరణమే



**(షణ్ముఖ వెలుగు, బ్రహ్మం గారి మఠం, ఆగస్టు 26)**

బ్రహ్మంగారి మఠం పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైమ్ నంబర్ 14/2026 కింద నమోదైన ఓబులేసు, కోడూరు సతీష్‌ల మృతి కేసులో మాదిగ దండోరా నాయకులు చేపట్టిన సుదీర్ఘ ఆందోళన నేపథ్యంలో లోతైన దర్యాప్తు నిర్వహించారు. ప్రొద్దుటూరు ఏఎస్పీ విభూ కృష్ణ ఆధ్వర్యంలో విచారణ అధికారి సమగ్ర దర్యాప్తు చేపట్టి, కేసు నిజాలను వెల్లడించారు. ఇది హత్య కాదని, ప్రమాదవశాత్తు జరిగిన మరణమేనని మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రొద్దుటూరు ఏఎస్పీ విభూ కృష్ణ స్పష్టం చేశారు. ఫిబ్రవరి 5న వీరిద్దరి హత్య జరిగిందనే అనుమానాలు, వినతులు, మాదిగ దండోరా ఆధ్వర్యంలో జరిగిన సుదీర్ఘ ఆందోళనల నేపథ్యంలో అన్ని కోణాల్లో దర్యాప్తు సాగింది. పోలీసు రికార్డులు, సంఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, సీసీటీవీ ఫుటేజ్, పోస్టుమార్టం నివేదికలు, ఫోరెన్సిక్ మెటీరియల్, డిజిటల్ ఆధారాలతో పాటు జలవనరుల శాఖ అందించిన సాంకేతిక నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈ ముగింపునకు వచ్చినట్లు అధికారుల బృందం తెలిపింది. మృతులిద్దరూ కాలువలోకి దిగే ముందు కలిసి ఉన్నారని, ఈ సంఘటనను సంతోష్ అనే వ్యక్తి ప్రత్యక్షంగా చూశాడని ఆధారాలు ధృవీకరించాయన్నారు. బాధితులు నీటిలో ఉన్న సమయానికి సంబంధించిన థంబ్‌నెయిల్స్ డిజిటల్ ఫోరెన్సిక్ పరీక్షల్లో లభ్యమయ్యాయి. ఇద్దరి పోస్టుమార్టం నివేదికల్లోనూ మరణానికి ముందే నీటిలో మునిగిపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయారని స్పష్టమైంది. కాలువ నీటి ప్రవాహ వేగాన్ని విశ్లేషించిన జలవనరుల శాఖ నివేదిక ప్రకారం, ఓబులేసు మృతదేహం దిగువకు కొట్టుకుపోవడం సాధ్యమేనని తేలింది. ఈ కేసులో ఎలాంటి హత్య లేదా కుట్ర కోణాలు లేవని, సేకరించిన సాంకేతిక, డిజిటల్, వైద్య ఆధారాలన్నీ ఒకదానితో ఒకటి సరిపోలుతున్నాయని వెల్లడించారు. అందువల్ల బాధితులిద్దరూ ప్రమాదవశాత్తు కాలువలో మునిగిపోవడం వల్లే మృతి చెందారని దర్యాప్తులో సమగ్రంగా నిర్ధారణ అయినట్లు స్పష్టం చేశారు.

# మాచర్లలో ఘనంగా మదర్ థెరీసా జయంతి వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 26)**



భారతదేశపు శాంతి దూత మదర్ థెరీసా జయంతి సేవ ప్రపంచానికే చాటి చెప్పి మనందరి మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మానవతా మూర్తి, త్యాగశీలి, ప్రేమామయి మదర్ థెరీసా. మదర్ థెరీస్సా 116వ జయంతి సందర్భంగా మాచర్ల పెన్షన్ అసోసియేషన్ భవనం నందు దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపొగుజార్జి మాట్లాడుతూ ఆగస్టు 26న 1910 వ సంవత్సరంలో నార్త్ ఇండోనేషియా స్కోప్ జే లో జన్మించింది. చిన్నతనంలో తండ్రిని కోల్పోయి చదువుకొని భారతదేశానికి సంబంధించిన భారతదేశ పౌరసత్వం కోసం మిషనరీ ఆఫ్ చారిటిని కలకత్తాలో 1950 సంవత్సరంలో స్థాపించి 45 సంవత్సరాల పాటు మిషనరీ పాఠశాలలో ప్రపంచంలో ఇతర దేశాలలో వ్యాప్తి చెందేలా పేదలకు, రోగులకు, అనాధలకు, క్షయ వ్యాధి గల వారికి, కుష్టు వ్యాధి గల వారికి సహాయం చేయడం జరిగింది. ఆమె బిరుదులు మానవ సేవకు 1979 సంవత్సరంలో నోబెల్ శాంతి పుష్కారాన్ని పొందింది. భారతదేశం నుండి ఆమె పొందిన మొట్టమొదటి పురస్కారం పద్మశ్రీ 1962 సంవత్సరంలో ఇచ్చారు. జవహర్లాల్ నెహ్రూ అవార్డు. 1969 సంవత్సరంలో ఇచ్చారు అంతర్జాతీయ అవగాహన కోసం ఆమోదించబడింది. రామన్ మొగసిస్ అవార్డు 1962సంవత్సరంలో అంతర్జాతీయ సేవకు గుర్తింపు లభించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబు, చిన్నజార్జ్, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 26)

హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పూర్తిస్థాయిలో సమాజంలో నిర్మూలించాలంటే ఆ వ్యాధి ఎలా సోకుతుందో ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి అనేది అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి ప్రకాశం జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన నియంత్రణ సమీకృత వ్యూహం దిష క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ ఎస్కె అమీన్ పేర్కొన్నారు. బుధవారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, దిశ, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, గ్రో, సమన్వయంతో ఒంగోలు కర్నూల్ రోడ్ లోని సెయింట్ జేవియర్స్ బాలికల జూనియర్ కాలేజీలో ఇంటెన్సిఫైడ్ ఐఇసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఎస్కె అమీన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దశ నుండే వివిధ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఎలా సంక్రమిస్తుంది. ఆ వ్యాధి సంక్రమించుకున్న ఉండాలంటే మనం ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాల పైన ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఈ అవగాహన కార్యక్రమాల్లో మీరు తెలుసుకున్న విషయాలను మీ ప్రాంతాల్లో ప్రజలకి విషయాలను చేరవేసి ఏ ఒక్కరు కూడా హెచ్ఐవి ఎయిడ్స్ బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత మన పై ఉందని పేర్కొన్నారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత చూపించకూడదని వారికి ప్రభుత్వం ద్వారా అందుతున్న ఏఆర్టి వైద్య సేవలు గురించి తెలియజేయడం, ఎవరైనా హెచ్ఎవి బాధితులు సక్రమంగా మందులు వాడుకున్న మధ్యలోనే ఆపేసినట్లయితే వారు క్రమం తప్పకుండా మందులు వాడుకునే విధంగా చూడాల్సిన బాధ్యత మనందరి పై ఉందని వారికి ప్రభుత్వ పథకాలు చేరువయ్యే విధంగా, హెచ్ఐవి ఎయిడ్స్ బాధిత బాలలకు, తల్లిదండ్రులు కోల్పోయిన బాలలకు ఉచిత విద్య వైద్యం ఆర్థిక సహాయ సహకారాలు అదే విధంగా చూడవలసిన బాధ్యత మనందరి పై ఉందని పేర్కొన్నారు. సిఎస్ఓఎస్ సాయి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పై తగు సూచనలు, సలహాలు కొరకు జాతీయ టోల్ ఫ్రీ 1097 పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు యొక్క వివరాలను గోప్యంగా ఉంచాలన్నారు. వారి విషయాలు బహిర్గతం చేయకూడదని పేర్కొన్నరు. ఈ కార్యక్రమంలో సెయింట్ జేవియర్స్ బాలికల జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం రోస్ మేరీ గ్రో, స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ ఎస్కె పీర్ భాష, అవుట్ ఇచ్ వర్కర్ ఎస్కె బ్రాహ్మణి, కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





# అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కుపాదం

**ఎన్ఫోర్స్‌మెంట్ ముమ్మరం చేసిన జిల్లా పోలీసులు**

**పేకాట ఆడుతున్న స్థావరం పై ఒంగోలు టాస్క్ ఫోర్స్ దాడి**

**ఆరుగురు అదుపులోకి తీసుకుని రూ.50,200, 7 సెల్ ఫోన్లు స్వాధీనం**



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 26)

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ఒంగోలు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నంగి గ్రామం శివారులో బుధవారం మధ్యాహ్నం సమయంలో పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సీఐ కమలాకర్ ఆధ్వర్యంలో ఎస్ఐ చెంచయ్య, ఏఎస్ఐ షేక్ మహబూబ్ బాషా, వారి సిబ్బంది ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 6 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.50,200 నగదు, 7 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వారి పై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు నిమిత్తం మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో టాస్క్ ఫోర్స్ పోలీసులు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, జూద క్రీడలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అలాగే జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం ఉంటే, వెంటనే డయల్ 112 నంబర్‌కు లేదా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సిఐ 9121102113, పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు మెసేజ్ ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు.

# సానిక ఎనికలో కూటమి శేణులు సమనయతో పని చేయాలి: పురదేశరి

**కూటమి ఎనికలో కూటమి ఐకగా బరిలోకి దిగుతుదన పురదేశరి**

**2024 ఫలితాలను సానిక ఎనికలో కూడా పునరావత చేయాలని పిలుపు**

**కేద సహకారతో అమరావతి, పోలవర పనులు వేగవతమయాయని వాఖ**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 26)

ఆధపదేశ్‌లో రాబోయే సానిక ససల ఎనికలోనూ ఎనీఏ కూటమి (టీడీపీ–బీజేపీ–జనసేన) ఐకగానే బరిలోకి దిగుతుదని బీజేపీ ఎపీ దగుబాటి పురదరేశరి సష చేశారు. రాజమడిలో బీజేపీ ఆధరలో నిరహిచిన 'మన ఊరు -- మన జెడా' కారకమాని ఎమెలీ సోము వీరాజు, రాజానగర ఎమెలే నలమిలి రామకషారెడిలతో కలిసి ఆమె పారభిచారు.ఈ సదరగా ఆమె మాటాడుతూ... 2024 అసెబీ ఎనికలో సాధిచిన చారితాతక విజయ మాదిరిగానే, రానున సానిక ససల ఎనికలోనూ కూటమి అభరుల గెలుపు కోస భాగసామ పారీల నాయకులు, కారకరలు పూరి సమనయతో కషి చేయాలని పిలుపునిచారు. 2024లో పజలు అదిచిన బలమైన మదతును సానిక ససలోనూ పునరావత చేయాలిన బాధత అదరిపై ఉదనారు. రాషలో బీజేపీ కమగా బలోపేతమవుతోదని చెపారు.కేద పభుత సపూర సహకారతో రాజధాని అమరావతి నిరాణతో పాటు పోలవర పాజెకు పనులు వేగవతమయాయని, రాషలో మౌలిక వసతుల కలనకు పాధానత లభిసోదని తెలిపారు. దేశ, రాష సమగ అభివదికి కేద, రాష పభుతాల మధ సమనయ అతత కీలకమని... సానిక సమరలో కూటమి జెడాను ఎగురవేసేదుకు పతి ఒకరూ కలిసికటుగా పనిచేయాలని సూచిచారు.

# కందుకూరులో మెగా జాబ్ మేళా



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 26)

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా గురువారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరగనుంది. ఐటీ, ఐటీఈఎస్ మాన్యుఫ్యాక్చరింగ్, మెడికల్ అండ్ ఫార్మాస్యూటికల్, రిటైల్, టెలికాలింగ్ తదితర రంగాలకు చెందిన 15 పైగా సంస్థలు పాల్గొంటాయి. 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, బీటెక్, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ ఉద్యోగ మేళాకు హాజరు కావచ్చు. 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల పురుషులు, మహిళలు, ఫ్రెషర్స్, అనుభవజ్ఞులు అర్హులు. యువతీ, యువకులు ముందుగా నైపుణ్యం పోర్టల్‌లో నమోదు చేసుకుని, జాబ్ మేళాకు హాజరు కావాలి. అభ్యర్థులు తమ బయోడేటా, రెజ్యూమ్, విద్యార్హత ధ్రువపత్రాలు, అవసరమైన ఇతర పత్రాలతో హాజరు కావాలి. పూర్తి వివరాలకు గోపీకృష్ణ 8897964505, రెహ్మాన్ 9160797311, గోపీనాథ్ 9542970871, ఏపీఎస్ఎస్ డీసీ కమాండ్ కంట్రోల్ నంబర్లు 9988853335, 8712655686, 8790118349, 8790117279లను సంప్రదించాలన్నారు. నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొని ఈ మెగా జాబ్ మేళా ద్వారా అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కులాంతర వివాహ జంటను మేదరమెట్ల పోలీస్ స్టేషన్‌లో హాజరు పరచిన దళిత నేత నీలం నాగేంద్ర



(షణ్ముఖ వెలుగు, మేదరమెట్ల, ఆగస్టు 26)

ఒంగోలు దళిత హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయంలో కులాంతర వివాహం చేసుకున్న జంటను బుధవారం మేదరమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ సుబ్బారావు ముందు నీలం నాగేంద్ర హాజరు పరిచారు. మంగళవారం రాత్రి కొరిశపాడు మండలం అనుబ్రోలు వారి పాలేనికి చెందిన రావూరి శివనాగలక్ష్మి అను కమ్మ కులానికి చెందిన యువతి కి అదే మండలం ప్రాసంగలపాడు గ్రామానికి చెందిన నూతలపాటి శేషు అను ఎస్సీ మాల కులానికి చెందిన యువకుడి కులాంతర వివాహాన్ని నీలం నాగేందర్‌రావు జరిపించారు. రావూరి శివ నాగలక్ష్మి నూతలపాటి శేషులు మూడేళ్లుగా ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారు. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయం తెలిసిన రావూరి శివ నాగలక్ష్మి అను కమ్మ కులస్తుల బంధువులు తల్లిదండ్రులు ఈ కులాంతర వివాహాన్ని వ్యతిరేకించారు. ఎస్సీ కులానికి చెందిన నూతలపాటి శేషుకు వివాహాన్ని కులం కారణంగా వారి పెద్దలు అంగీకరించలేదు. వేరే పెళ్లి చేస్తామని పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. తాము చెప్పినట్టు పెళ్లి చేసుకోకపోతే చంపేస్తామని శివ నాగలక్ష్మి ని బెదిరించారు. ఈ పెళ్లి విషయమై ఊరిలో కూడా పెద్దల పంచాయితీలు జరిగాయి. కానీ కులం కారణంగా యువకుడు ఎస్సీ కులస్తుడనే కారణంతో గ్రామ పెద్దలు సనాతన ధర్మం పాటిస్తూ కులాంతర ప్రేమ వివాహానికి నిరాకరించారు. తప్పనిసరి పరిస్థితుల్లో దళిత యువకుడు నూతలపాటి శేషు బంధువులు ఒంగోలులోని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావుని ఆశ్రయించారు. తమ కులాంతర జంటకు రక్షణ కల్పించాలని అధికార తెలుగుదేశం పార్టీ అగ్రకుల పెద్దల నుండి పోలీసుల నుండి రక్షణ కల్పించాలని మేదరమెట్ల పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ సుబ్బారావుకి కులాంతర వివాహ జంటను అప్పగించారు. కొరిశపాడు పోలీస్ స్టేషన్‌లో రావూరి శివనాగలక్ష్మి కనిపించడం లేదని మిస్సింగ్ కేసు నమోదు చేశారు. చట్టబద్ధంగా మేజర్లైన రావూరి శివ నాగలక్ష్మి, నూతలపాటి శేషు వివాహ జంటను తాము మేదరమెట్ల పోలీస్ స్టేషన్‌లో హాజరు పరుస్తామని, దర్శి డిఎస్పికి ఇచ్చిన హామీ మేరకు నీలం నాగేంద్ర కులాంతర వివాహజంట ను మేదరమెట్ల పోలీస్ స్టేషన్‌లో హాజరు పరిచారు. తమది కమ్మని ప్రభుత్వం అని కుల అహంకారంతో కులాంతర వివాహజంటకు, వారి బంధువులకు హాని కలిగిస్తే చట్ట ప్రకారం మూల్యం చెల్లించుకోవసి వస్తుందని శివ నాగ లక్ష్మి బంధువులను నీలం నాగేంద్రరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్ష, కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్ పత్రా బంగారం, నీలం మాల సభ కన్వీనర్ మేడికొండ మురళి, మాల మహానాడు అద్దంకి అధ్యక్షులు కిరణ్ కుమార్, తదితరులు ఉన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com